క్లుప్తంగా

బాస్కెట్‌బాల్ రాష్ట్ర జట్టుకు ఏలూరు క్రీడాకారిణులు



ఎస్‌జీఎఫ్ బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారిణులు

ఏలూరు రూరల్: బాస్కెట్‌బాల్ రాష్ట్ర జట్టుకు ఏలూరు కస్తూరిబా బాలికల పాఠశాల క్రీడాకారిణులు ఎ.రుత్విక, జి.పూజిత ఎంపికయ్యారని హెచ్ఎం జి.సునీత తెలిపారు. వీరు గతేడాది నవంబర్ 24 నుంచి 26 వరకు కోనసీమ జిల్లా రాయవరంలో జరిగిన రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ బాస్కెట్‌బాల్ పోటీల్లో నైపుణ్యం ప్రదర్శించారని పేర్కొన్నారు. ఈ నెల నాలుగు నుంచి ఏడో తేదీ వరకు చత్తీస్‌ఘడ్, రాజనందిగామ్‌లో అండర్-17 స్కూల్‌గేమ్స్ జాతీయ బాస్కెట్‌బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. గతంలోనూ పలువురు క్రీడాకారిణులు జాతీయ స్థాయిలో తమ పాఠశాలకు పేరు, ప్రఖ్యాతలు తీసుకొచ్చారని గుర్తుచేశారు. క్రీడాకారిణులను వ్యాయామ ఉపాధ్యాయులు కె.మరళీకృష్ణ, ఎంపీఎల్ ప్రసన్న అభినందించారు.

భక్తిశ్రద్ధలతో పానకం నివేదన



పవర్‌పేట వాసుదేవ స్వామి

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక పవర్‌పేట వాసు ఆలయంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామి వారికి విశేష పూజలు చేశారు. ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ, నిత్యార్చన నిర్వహించారు. అనంతరం భక్తుల గోత్రనామాలతో అష్టోత్తర పూజలు చేశారు. స్వామి వారికి వడమాలతో విశేష అలంకరణ చేశారు. అనంతరం ఆలయంలో అంబరమే తన్నీరే తోరే (పానకం నివేదన, వినియోగ) కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో సుందరకాండ పారాయణ స్థానిక భక్త మండలి ఆధ్వర్యంలో నిర్వహించారు. అర్చకులు కందుకూరి వేంకట విజయ్ కుమార్ విశేష పూజలు చేయగా, కార్యనిర్వహణాధికారి ఎం రామాంజనేయులు కార్యక్రమలను పర్యవేక్షించారు.

నేడు ఏలూరులో 144 సెక్షన్

ఏలూరు రూరల్ : బుధవారం ఏలూరు నగరంలో 144 సెక్షన్ విధించామని తహసీల్దార్ బి.సోమశేఖర్ తెలిపారు. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం రాత్రి 11 గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని వెల్లడించారు. అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బంది బుధవారం కలెక్టరేట్ ముట్టడి నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఈ నిర్ణయం తీసుకున్నామని తహసీల్దార్ పేర్కొన్నారు.

విద్యుత్ ఏఓకు పదోన్నతి

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఏలూరు ఆపరేషన్ సర్కిల్ పరిధిలో అకౌంట్స్ అధికారిగా పని చేస్తున్న ఆర్ శ్రీనివాసరావుకు పదోన్నతి లభించింది. ఈ మేరకు ఆయనకు సీనియర్ అకౌంట్స్ అధికారిగా పదోన్నతి కల్పిస్తూ ఈపీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పృధ్వీతేజ్ ఇమ్మడి ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీనివాసరావును విశాఖపట్నంలోని సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో బీఅండ్ఆర్ ఎస్ఏఓగా నియమించారు.

త్యాగశీలి ఏబీ బర్ధన్

ఏలూరు (టూటౌన్): మహోన్నత త్యాగశీలి ఏబీ బర్ధన్ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డేగా ప్రభాకర్ కొనియాడారు. ఎనిమిదో వర్ధంతి సందర్భంగా బర్ధన్‌కు స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తిభవన్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బక్ల కనకదుర్గారావు, యర్రా వెంకటేశ్వరరావు, గొర్లి స్వాతి, మావూరి విజయ, బేతా శంకర్, బుగ్గల ప్రభాకర్, ఎంఏ హకీం తదితరులు పాల్గొన్నారు.

అవ్వా తాతలకు భరోసా

- అవ్వా తాతలకు భరోసా
- రూ.3 వేల పెన్షన్ పెంపుతో ఆదరణ
- ఏలూరులో 30,514 మందికి పెన్షన్లు
- కొత్తగా 1,131 మంది దరఖాస్తులు



ఏలూరులో వృద్ధురాలికి పెన్షన్ అందిస్తున్న ఏఎంసీ చైర్మన్ చిరంజీవులు, కోఆప్షన్ సభ్యుడు జాన్ (ఫైల్)

ఏలూరు టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల హామీలో భాగంగా వైఎస్సార్ పింఛను కానుకను రూ.2,750 నుంచి రూ.3 వేలకు పెంచారు. 2019 ఎన్నికల్లో వైఎస్ జగన్ పింఛన్ సొమ్మును పెంచుకుంటూ పోతానని చెప్పిన విధంగానే రూ.250 చొప్పున పెంచుతూ ఆఖరి ఏడాది రూ.3 వేలకు పెంచారు. దీనిపై పింఛన్ లబ్ధిదారుల్లో ఆనందం వెల్లువిరుస్తోంది. ఎమ్మెల్యే ఆళ్ల నాని సారథ్యంతో ఏలూరు అర్బన్ పరిధిలో వైఎస్సార్ పింఛన్ కానుక లబ్ధిదారులకు బుధవారం నుంచి పంపిణీ చేయనున్నారు. ఏలూరు నగరపాలక సంస్థ 79 సచివాలయాల పరిధిలో 30,514 మందికి పింఛన్ల పంపిణీకి చర్యలు చేపట్టారు. గతంలో 29,383 పింఛన్లు అందిస్తుండగా, తాజాగా దరఖాస్తు చేసుకున్న మరో 1131 మందికి పెన్షన్లు మంజూరయ్యాయి.

రూ.8.95 కోట్ల పంపిణీ

ఏలూరు అర్బన్ పరిధిలో 30 వేల మందికిపైగా వైఎస్సార్ పింఛన్ అందించనున్నారు. కొత్తగా మంజూరైన పింఛన్లను ఈ నెల 5 నుంచి పంపిణీ చేయనున్నారు. ఏలూరు అర్బన్‌లో 29,664 మందికి ఇప్పటికే పెన్షన్లు అందించేందుకు అనుమతులు రాగా, కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారిలో 729 మందికి 5వ తేది నాటికి అనుమతులు వస్తాయని అధికారులు చెబుతున్నారు. అభయహస్తం లబ్ధిదారులకు రూ.500 ఇస్తుండగా మిగిలిన లబ్ధిదారులకు రూ.3 వేలు, సీకేడీయూ లబ్ధిదారులకు రూ.10 వేలు, డీఎంహెచ్‌ఓ కేటగిరిలో లబ్ధిదారులకు రూ.5 వేలు చొప్పున పింఛన్ అందజేస్తున్నారు.

లబ్ధిదారులు ఇలా..

ఓఏపీ	13,975
వీవర్స్	769
వితంతువు	9063
వికలాంగులు	3725
గీతకార్మికులు	47
ఫిషర్‌మెన్	36
ట్రాన్స్‌జెండర్స్	31
చర్మకారులు	198
ఒంటరి మహిళలు	1428
డప్పు కళాకారులు	68
సీకేడీయూ	69
డీఎంఅండ్‌హెచ్‌ఓ	169
అభయహస్తం	86

పండుగలా పింఛన్ పంపిణీ



ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలో వైఎస్సార్ పింఛను కానుక పండుగ వాతావరణంలో పంపిణీకి చర్యలు చేపట్టాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికీ ఈ నెల 5 నుంచి అందజేసేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం నిర్ణయించిన మేరకు ఈ నెల నుంచి రూ.3 వేలు పెన్షన్ నగదును పంపిణీ చేసేలా చర్యలు తీసుకున్నాం.

– సంక్రాంతి వెంకటకృష్ణ, కమిషనర్, ఏలూరు నగరపాలక సంస్థ

వడ్రంగి పనివార్లకు అండగా రాష్ట్ర ప్రభుత్వం



వడ్రంగి పనివార్ల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న నాయకులు

ఏలూరు (టూటౌన్): పనులు లేక ఇబ్బందులు పడుతున్న వడ్రంగి పనివార్లకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ డెవలప్‌మెంట్ అండ్ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ లక్కోజు రాజగోపాలచారి అన్నారు. స్థానిక పవరేపేటలోని వడ్రంగి సంక్షేమ భవన్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన సంఘం విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏలూరు నియోజకవర్గంలో సుమారు ఎనిమిది వేల మంది వడ్రంగి వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నట్టు చెప్పారు. వడ్రంగి పనివార్ల సమస్యలను ఎమ్మెల్యే ఆళ్ల నాని దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని రాజగోపాలాచారి హామీ ఇచ్చారు. సంఘం అధ్యక్షుడు పొట్నూరి శివరావు మాట్లాడుతూ 50 సంవత్సరాలు దాటిన వడ్రంగి కార్మికులకు పింఛను ఇవ్వాలని, ఆటోనగర్లో వర్క్‌షాపుల నిర్వహణకు స్థలాలు, భవన నిర్మాణానికి ఎంపీ నిధులు, విశ్వబ్రాహ్మణులకు అపర కర్మ భవనం నిమిత్తం స్థలం, శనివారపుపేటలో తమ పూర్వీకుల నుంచి వస్తున్న విశ్వబ్రాహ్మణ రుద్రభూమి అభివృద్ధికి కార్పొరేషన్ ద్వారా నిధులు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర వడ్రంగి సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

సంఘం ఏలూరు నగర నూతన కమిటీ అధ్యక్షుడిగా పొట్నూరి శివరావు, ప్రధాన కార్యదర్శిగా కెల్ల దుర్గాప్రసాద్, కోశాధికారిగా వీర్ని వైనతేశ్వరరావు, గౌరవాధ్యక్షుడిగా కర్రి సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా కొత్తల శివకుమార్, మోదిన రామతమ్మాచార్యులు, దాసోహం వెంకటేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా విశ్వకోటి గంగాప్రసాద్, కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో శనివారపుపేట రుద్రభూమి కమిటీ అధ్యక్షుడు అద్దంకి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి దించి నాడ దుర్గాప్రసాద్, శ్రీ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ముదునూరి వెంకట సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మానేపల్లి నాగేశ్వరరావు, అద్దంకి బ్రహ్మం, సైదు ఖలీల్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

4న లూయిూ బ్రెయిలీ జయంతి

ఏలూరు (టూటౌన్): బ్రెయిలీ లిపి ప్రదాత సర్ లూయిూ బ్రెయిలీ 215వ జయంతి కార్యక్రమం ఈనెల 4న ఉదయం నుంచి ఏలూరు కలెక్టరేట్ సమీపంలోని గిరిజన్ భవన్‌లో నిర్వహించనున్నట్టు విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయోవృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు పి.రాకడ మణి తెలిపారు.

ఉపాధ్యాయ సంఘాల క్యాలెండర్ల ఆవిష్కరణ



పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్



అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): వివిధ ఉపాధ్యాయ సంఘాల నూతన సంవత్సర క్యాలెండర్లను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆవిష్కరించారు. ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్‌టీయూ) ఏలూరు జిల్లా శాఖ టేబుల్ క్యాలెండర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. సంఘ నాయకులు పువ్వుల ఆంజనేయులు, కేవీ సుబ్బారావు, పామర్తి ఏసురాజు, ఎం రాధ, బి.ధర్మారావు, కె.సూర్యనారాయణ, డి.హరిశివ ప్రసాద్, ఎస్‌డీ ముర్థలీన్, ఐ.వెంకటేశ్వర రావు, జేఎస్ కృష్ణ బాలాజీ తదితరులు పాల్గొన్నారు. అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఏలూరు జిల్లా శాఖ టేబుల్ క్యాలెండర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూక్యా రాము, నంబూరి శ్రీనివాసరావు, కోశాధికారి ఇ.బాలాజీ, సభ్యులు బి.రవి, బి.రమేష్ పాల్గొన్నారు.

రక్తదాత రవీంద్రప్రసాద్‌కు జాతీయ పురస్కారం

దెందులూరు: గంగన్నగూడెం గ్రామానికి చెందిన అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ల్యాండ్ సర్వే రవీంద్ర ప్రసాద్‌కు రక్తదాన సేవకుడిగా జాతీయ పురస్కారం లభించింది. మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జాతీయ స్థాయిలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన వ్యక్తులకు గ్లోబల్ ఫౌండేషన్ సంస్థ రవీంద్ర ప్రసాద్‌కు తెలంగాణ అసెంబ్లీ మాజీ స్పీకర్ కొండా మధుసూదనాచార్యులు, కేంద్ర మాజీ మంత్రి, ఎంపీ వేణుగోపాలాచారి, తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ ఆకుల భరణం మోహన్, శర్మ చేతుల మీదుగా జాతీయ పురస్కారాన్ని అందజేశారు. స్వచ్ఛంద సంస్థ ద్వారా రక్తం కావాల్సిన వారు ఎవరికైనా రవీంద్రప్రసాద్‌ను సంప్రదిస్తే దాతల నుంచి రక్తాన్ని సేకరించి బాధితులకు అందించినందుకు జాతీయ పురస్కారాన్ని ఆయనకు అందజేశారు.

బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



బీసీ సంక్షేమ సంఘం ఏలూరు అర్బన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాని

ఏలూరు (టూటౌన్): జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఏలూరు అర్బన్ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆళ్ల నాని మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ బీసీలకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండదండలు అందిస్తుందని చెప్పారు. ఏలూరు నియోజకవర్గంలో అన్నింటా బీసీలకే అధిక ప్రాధాన్యత ఇచ్చినట్టు తెలిపారు. సంఘం ఏలూరు అర్బన్ అధ్యక్షుడు లక్కోజు గోపి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు కుటుంబ పెద్దగా రాజకీయంగా తమ అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న ఆళ్ల నాని చిత్రపటంతో క్యాలెండర్‌ను రూపొందించామని తెలిపారు. కార్యక్రమంలో ఏలూరు జిల్లా బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు పేడేటి రామారావు, ఏలూరు జ్యూవెలరీ అధ్యక్షుడు తమ్మన మధుసూదన్‌రావు, కొనకళ్ల దామోదరరావు, కేకేఎస్ బ్రహ్మాజీ, మద్దుల మురళి, తూర్పుకాపు సంఘం అధ్యక్షుడు అబ్బిరెడ్డి రంగముత్యాలు, బీజీ యువజన కార్యదర్శి ఈదలాడ నాని, కొనకళ్ల మల్లికార్జునరావు పాల్గొన్నారు.

సజావుగా ఓటర్ల నమోదు



రాజకీయపార్టీ నాయకులతో మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ సుబ్బారావు

ఏలూరు రూరల్: ఓటర్ల నమోదు ప్రక్రియపై రాజకీయ పార్టీల నాయకులు తమ అభిప్రాయాలను తెలపాలని ఎన్నికల సంఘం, ఏలూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి, జెడ్పీ సీఈఓ కేఎస్ఎస్ సుబ్బారావు అన్నారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఓటర్ల నమోదు ప్రక్రియ సజావుగా సాగుతోందని చెప్పారు. ఈ నెల 5వ తేదీతో ఓటరు నమోదు, తొలిగింపు, మార్పులు, చేర్పుల ప్రక్రియ ముగుస్తుందన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఈ నెల 22న ఓటర్ల తుది జాబిత ప్రచురిస్తామని తెలిపారు. పలువురు ఓటర్ నమోదు పక్కాగా ఉండాలని సీఈఓను కోరారు. సమావేశంలో తహసీల్దార్ బి.సోమశేఖర్, డిప్యూటీ తహసీల్దార్ విద్యాసాగర్, నగర కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ బాపిరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు నగర డిప్యూటీ మేయర్ గుడిదేశి శ్రీనివాస్, మంచెం మైబాబు, కాటూరి సాంబ, బీఎస్పీ, సీపీఐ, టీడీపీ నాయకులు డి.రత్నబాబు, పి.కిషోర్, వాడపల్లి వాసు, పలు కేంద్రాల బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

అలరించిన సంగీత, పౌరాణిక నాటక కార్యక్రమాలు



భక్తి సంగీత విభావరి నిర్వహిస్తున్న చిన్నారులు



రామాంజనేయ యుద్ధం పౌరాణిక నాటకం ప్రదర్శిస్తున్న కళాకారులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక రామచంద్రరావు పేట వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారి త్రిసప్తాహ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి ప్రదర్శించిన సంగీత, పౌరాణిక నాటక, హరికథ కార్యక్రమాలు భక్తులను అలరించాయి. సాయంత్రం నగరానికి చెందినకూర్మాల నాగశ్రీ, భాగ్యవల్లి భక్తి సంగీత కార్యక్రమం భక్తుల వీనుల విందు చేసింది. నగరానికి చెందిన గరికపాటి ఆర్ట్స్ ఆధ్వర్యంలో గరికపాటి కాళిదాసు పర్యవేక్షణలో నిర్వహించిన శ్రీ రామాంజనేయ యుద్ధం నాటకం గుక్కతిప్పని పద్యాలతో ఆకట్టుకుంది. నగరానికి చెందిన సప్పా భారతి భాగవతారిణి నర్తనశాల అనే అంశంపై ప్రదర్శించిన హరికథా కాలక్షేపం అలరించింది. ఉత్సవాల్లో భాగంగా ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ, నిత్యార్చన నిర్వహించి అనంతరం శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ చేశారు. ఉదయం 10 గంటలకు స్వామి వారి నిత్య కల్యాత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి విశేష అలంకరణ చేసి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి తీర్థ ప్రసాద వితరణ చేశారు. అర్చకులు కిళాంబి మారుతీ శ్రీనివాస రామానుజాచార్యులు విశేష పూజలు చేయగా, ట్రస్ట్‌బోర్డు చైర్మన్ తోలేటి శ్రీనివాస్, ట్రస్టీలు భక్తులకు సౌకర్యాలు కల్పించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి నాగం సన్యాసిరావు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

'జన్ భగీదారీ'ని విజయవంతం చేయాలి



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

ఏలూరు(మెట్రో): విజయవాడలో ఈనెల 19న బీఆర్ అంబేడ్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణకు నాందిగా ఏలూరు జిల్లాలో ఈనెల 5 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించే జన్ భగీదారీ కార్యక్రమం విజయవంతానికి పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఏలూరు కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జన్ భగీదారీ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఈనెల 5న కాలేజీ స్థాయిలో, 6న జిల్లాస్థాయిలో విద్యార్థులకు వక్తృత్వం, వ్యాసరచన, పెయింటింగ్, క్విజ్ తదితర అంశాలపై పోటీలు నిర్వహించాలన్నారు. ఈనెల 11న ఏలూరు ఇండోర్ స్టేడియంలో బీఆర్ అంబేడ్కర్ జీవిత సంగ్రామం, ఇతర ముఖ్య ఘట్టాలపై జిల్లాస్థాయి సమావేశం, ఫొటో ఎగ్జిబిషన్, అదే రోజు మానవహారం, రక్తదాన శిబిరం నిర్వహించాలని ఆదేశించారు. ఈనెల 18న ఉదయం ఏలూరు ఇండోర్ స్టేడియం నుంచి పాత బస్టాండ్ వరకు మారథాన్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలన్నారు.

విగ్రహాలను సిద్ధం చేయాలి

ఈనెల 11వ తేదీలోపు జిల్లాలో ఉన్న బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలను శుభ్రపరచి, పెయింటింగ్ వేయించాలని, ఈనెల 17న విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పిస్తూ ప్రతిజ్ఞ చేసే కార్యక్రమాలను నిర్వహించాలని, ఫ్లెక్స్‌లపై సంతకాలు సేకరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈనెల 19న అధికారులంతా తమ సెల్‌ఫోన్‌లో అంబేడ్కర్ చిత్రపటాన్ని డీపీగా పెట్టుకోవాలని సూచించారు. జేసీ బి.లావణ్యవేణి మాట్లాడుతూ జన్ భాగీదరి విజయవంతానికి ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, డీపీఓ తూతిక శ్రీనివాస విశ్వనాథ్, జెడ్పీ సీఈఓ కేఎస్ఎస్ సుబ్బారావు, డీఆర్‌డీఏ పీడీ ఆర్.విజయరాజు, డీఈఓ శ్యామ్ సుందర్, మెప్మా పీడీ ఇమ్మానియేల్, ఆర్ఐఓ కె.చంద్రశేఖర్, ఇన్‌చార్జి డీఎంహెచ్‌ఓ నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనరు ఎస్.వెంకటకృష్ణ, డీఎస్‌డీఓ డి.శ్రీనివాసరావు, డీపీఆర్ఓ ఆర్‌వీఎస్ రామచంద్రరావు, పలువురు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ఏలూరు మండల కమిటీల నియామకం

ఏలూరు టౌన్: వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ ఏలూరు మండల కమిటీ నియామకానికి పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆళ్ల నాని సారథ్యంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించింది. ఏలూరు నియోజకవర్గాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి మండల కమిటీలను నియమించారు. ఆ కమిటీలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

ఏలూరు క్లస్టర్–1 కమిటీ

అధ్యక్షులు సుంకర చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఆదేపల్లి నారాయణరావు, పట్నాల నాగ విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శులు పిట్టా ధనుంజయ్‌కుమార్, ఎలిశెట్టి శేఖర్, లంకలపల్లి గణేష్, ట్రెజరర్ కందుకూరి మాలిక్, కార్యదర్శులుగా పాము సామ్యూల్, పిల్లా కనకరావు, శ్రీను, మధ్యాహ్నపు ప్రభాకర్ నాయుడు, రంగ ముత్యాలు, కార్యనిర్వాహక సభ్యులు పిచ్చుకల సూర్యప్రకాష్, నాగులపల్లి గంగాధర్, కొల్లిపర భగవాన్, సయ్యదులు ఏడుకొండలు, బండారు శ్రీను, మారాల వెంకట సత్యనారాయణ, బొల్లి సీతారామయ్య, కిక్కిశెట్టి శ్రీనివాస్, పాలేటి ఆంజనేయులు, కె.వెంకటేశ్వరరావు, గంటా రంగరావు, గోవాడ పరశురాములు, లావేటి రామాంజనేయులు, లంకలపల్లి ప్రసాద్, ఉపాధ్యాయ రాధాకృష్ణ, కొణిదెల సాయిశ్రీనివాస్, మధ్యాహ్నపు సుబ్రహ్మణ్యం, సాయన్న రాంబాబు, ఎస్ రాజేంద్ర, నాగళ్ల కొండ, కొండేటి పోతురాజు, బగ్గ బాబ్జి, దాకారపు రవి.

ఏలూరు క్లస్టర్–2 కమిటీ

అధ్యక్షులు నూకపెయ్యి సుధీర్‌బాబు, ఉపాధ్యక్షులు అన్నపనేని రవి, భాస్కర్ల రామనాగ శంకర్, జక్కుల రవికుమార్, ప్రధాన కార్యదర్శులు కిల్లారపు బుజ్జి, లంకబత్తిన ఏసుపాదం, ఎస్‌కే సత్తార్, ట్రెజరర్ పిల్లారిశెట్టి కృష్ణకుమార్, కార్యదర్శులు కుందేటి చిన్ని, రేఖపల్లి లక్ష్మీనారాయణ, కాగాని అచ్చిబాబు, కుప్పాల ఆంజనేయులు, తోట శివ, కార్యనిర్వాహక సభ్యులు బల్లాపు నాని, మేరుగు సత్యనారాయణ, గండికోట గోవిందు, పంచకర్ల ప్రసాద్, చిందా కృష్ణంరాజు, ఎం.శ్యామ్‌సుందర్ రెడ్డి, జీ.రత్నాలు, దోనేపూడి శ్రీను, గొర్రుముచ్చు రవి, వేమంద్ర రవి, పేరిశెట్టి శ్యామలరావు, బొర్రా సుబ్బారావు, గద్దె రాజేశ్వరరావు, పిల్లా వెంకట రాంబాబు, గుడిపూడి చింటూ, కరణం దుర్గారావు, కర్రా శివ, ఆరిమిల్లి దుర్గారావు, వీరవల్లి రామకృష్ణ, కత్తిరి వెంకటేశ్వరరావు, బొండాడ దుర్గారావు.

ఏలూరు క్లస్టర్–3 కమిటీ

అధ్యక్షులు మంచెం మైబాబు, ఉపాధ్యక్షులు పిల్లా రమేష్, జనపరెడ్డి వాసు గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శులు కొలికిపాముల తిరుపతి, నున్నా రవిచంద్రకిషోర్, ఎండీ అఖిల్ పాషా, ట్రెజరర్ ఉప్పుల సన్నీ చైతన్య, కార్యదర్శులుగా అహ్మద్ అమీర్‌జాన్, కండరేకుల నాయుడు, పల్లెల సత్యనారాయణ, గారపాటి వీరాస్వామి, బేతపూడి కిరణ్ (చంటి), కార్యనిర్వాహక సభ్యులు కందుల చిన్ని, కొట్టు కోటేశ్వరరావు, శివారపు రఘు, ఎండీ సలీమ్, ఎస్‌కే రహమాన్, కండేపూడి రంగారావు, జోగా జోన్నప్ప, పొన్నాడ కోటేశ్వరరావు, సాగు శ్రీనివాస్, వర్రి శ్రీనివాసరావు, మర్రాపు రాయప్ప, మిడతాని దుర్గారావు, పరవాడ బుజ్జి, వెల్లంకి పోతురాజు, వనమాడి కృష్ణ, ఎండీ ఆరీఫ్, కోవాడ దుర్గారావు, ఎండీ అనిష్‌పాషా, మదర్‌ఖాన్, అట్టాడ రామకృష్ణ, కొల్లి నాగేశ్వరరావు, తెంటు సాగర్, అలగంజి నాగరాజు, కురుకంటి ఆమోసు, పైడిపోగు దేవయ్య.

టెన్త్‌లో నూరుశాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): మార్చి నెలలో నిర్వహించే పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు నూరుశాతం ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి పి.శ్యామ్ సుందర్ సూచించారు. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు డీఈఓని తన కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధకనబరిచి, వారి ఉత్తీర్ణకు కృషి చేయాలన్నారు. అనంతరం జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, ఎస్పీ మేరీ ప్రశాంతి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి, ట్రజరీస్ అండ్ అక్కౌంట్స్ డిప్యూటీ డైరెక్టర్లను ఏపీటీఎఫ్ నాయకులు కలిసి పుష్పగుచ్ఛాలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.రామారావు, బి.రెడ్డిదొర, జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే రంగావలి, సంఘ నాయకులు డీకేఎస్ఎస్ ప్రకాష్ రావు, కేఎస్ రమాదేవి, టి.ప్రకాష్, ఎ.శ్రీనివాసరావు, ఎస్ రామ్‌శేషు, టి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	32
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	23
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	38
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	37

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	12
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	25
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	16
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	21
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	22
ద్వారకాతిరుమల -ఏలూరు- బీహెచ్‌ఈఎల్	22.15	4822	23
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	37
ఏలూరు -తిరుపతి	16.00	4830	28